ఆంధ్రభూమి వినోదవ్యాసావళి

ఆదివారం 16-6-1963

చీకటి నీడలు

యస్. వి. ప్రభాకర్‌రావు

తెల్లవారు తున్నది. అప్పుడే నిద్ర నుంచి లేచిన రవణ కిటికీలో నుంచి బయటకు చూసింది. నిశ్శబ్ద ప్రకృతి తూర్పున అరుణరాగం....చూస్తూంటే ఆమెలో ఏవో తీయని అనుభూతులు కలుగ సాగాయి. చిన్నతనంలో తను గడిపిన రోజులు....చంకనలిం దెత్తుకొని ఒయ్యారంగా నడిచి పోయిన ఒకనాటి ప్రశాంత వాతావరణం జ్ఞప్తికి తెచ్చింది ఆమెకు యీరోజు వాతావరణం కూడా

రాత్రి గడిచి పో యిం ది! చీకటి ఛాయలు తొలిగి పోయి వెలుగు రేఖలు ఉదయించాయి. మళ్ళీ చీకటి వస్తుంది!.. జీవితంలో మానవుడు నిత్యం పొందే కష్టసుఖాల కలయికను ప్రకృతి కూడా పొందుతూంటుంది కామోసు అనిపించింది రవణకు. చీకటి వెలుగులను తలచుకొంటే....ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చింది.

ఆ వీధిలో యింకా జనసంచారం లేదు. నాయుడుగారి పెంపుడు కోడి కంపౌండు గోడమీద కూర్చొని ఎలుగెత్తి కూసింది మేలు కొలుపుగా.

మానవుల సుఖ దుఃఖాల బ్రతుకులను నిత్యం తనలో ప్రదర్శించి—వారికి సాను భూ తి గా సందేశం పంపుతూంటుంది ప్రకృతి అనుకొంది రవణ....బాధలతో చితికిన తన బ్రతుకు పై ఇక వె లు గు ప్రసరించదు. అనే ఆలోచన రాగానే రవణ హృదయమంతా తీ ర ని శోకం ఆవరించింది.

గతంలో గడిచిపోయిన తన జీవితం సినీమా రీలులా తిరిగింది ఆమె మస్తిష్కంలో....

ఏమీ తెలియని పసితనంలో వచ్చిన కుటుంబ కలహాలకు గురియై బావనుంచి వేరయింది రవణ.

పరంధామయ్య చాలా పట్టుదల కలిగిన మనిషి....ఆయనకు ఒక్కగా నొక్క కూతురు ర వ ణ. చిన్నతనంలో.... చిలిపిగా అల్లరి చేసే రవణను చూస్తూ ఎంత అల్లరి చేసినా, మా అమ్మాయి మంచిదే, అనుకొని మురిసిపోతూ వుండేవారు. సుభద్రమ్మ....పరంధామయ్యలు.

ఒకనాడు ఆటలలో నుంచి బయట పడిన రవణకుఅమ్మా, నాన్న, తాతయ్య కంగారుగా బట్ట సర్దుకోవడం కనుపించింది కాని ఎందుకు అలా బట్టలు సర్దుకొంటున్నారో అర్థంకాలేదు. రవణ తా త య్య—సుబ్బారాయుడుగారి ముఖంలో విచారం డింధోళదలు గూడు కట్టుకు వున్నాయి. దీపాల వేళ పరంధామయ్య తీసుకు వచ్చిన బండిలో అంతా స్టేషనుకు చేరుకొన్నారు.

రవణ తల్లి దగ్గరకు చేరి "అమ్మా! మనం ఎక్కడి వెడుతున్నాం?...." అని అడిగింది.

అత్తయ్య గారింటికి అని సమాధానం చెప్పి వూరుకొంది సుభద్రమ్మ.

"అత్తయ్య గారియింటికి" అనగానే చిన్నా మేడ....ముందు పూలతోట రవణ చిన్నారి ఆలోచనలోకదిలాయి. తనంటే ఎంతో యిష్టంగా చూస్తూ, అమ్మ తనని తిడుతూంటే తననే వెన కేసుకు వచ్చే అత్తయ్య అంటే అనకెంతో యి ష్ట ం తలుచుకొని మురిసి పోయింది రవణ.

రైలుబండి వచ్చి ప్లాటుఫారం మీద ఆగింది. గ్రుడ్డి దీపాల వెలుగులో—తెలువు నలువుల దుస్తులతో కదిలిపోయే) వయాణీకులను తప్పించు కొంటూ బండి ఎక్కాను. సుబ్బారాయుడుగారి కుటుంబం. హడలెత్తేటట్టు పెద్దగా కూసి ముందుకు నడిచింది రైలు.

తోటలో ఆడుకొంటూంటే వెనకాలే వచ్చి జడకు రాయికట్టి ఏడ్పించే కొంటె బావ జ్ఞాపకానికి వచ్చాడు. ఈ సారి బావసెలాగైనా ఏడ్పించాలను కొంది. రవణ.

"ఎలావుంటుందో?....ఏమిటో?" అనుకొన్నారు సుబ్బారాయుడుగారు తన కూతురు జబ్బుతో వుందని తలుచుకొని.

అందరి మొఖాల్లోకి అర్థంకాక చూస్తూ, రైలుకుదుపుకు కునికి పాట్లతో జోగుతు నిద్రాదేవి ఒడిలో కి జారి పోయింది. రవణ.

వారం రోజులు బావతో ఆటలలో గడిచి పోయాయి. అ త్త య్య అస్తమా న మూ మంచంమీద పడుకొని వుండేది జ్వరంతో. సూటు వేసుకొని లోలు సంచి చేతపట్టుకొని వచ్చే డాక్టర్ ఆయన యిచ్చే సూది మందు భయంతో తలుపు దగ్గర నుంచొని చూసేది రవణ.

ఒకరోజు మధ్యాహ్నం ర వ ణ ను ఆమె అత్తయ్య లక్ష్మి దగ్గరకు పిలిచింది లోతుకు పోయిన ఆమెకళ్ళు రవణకు చాలా భయం కలిగించాయి. నూనె లేక సంస్కార వి హీ న మై న లక్ష్మి ముంగురులు గాలికి నీరసంగా ఆమె నుదుట తచ్చాడాయి. బిత్తరపోయి నిలుచున్న రవణనేసి చూసి చిన్నగా—నీరసంగా నవ్వి "ఏవమ్మా! బాగా ఆడుకొంటున్నావా?" అంది,

"ఊ!" అందిరవణ.

"బావ ఏంచేస్తున్నాడమ్మా?" అని అడిగింది లక్ష్మి.

"ఎక్కడికో ఆడుకోవడానికి వెళ్ళినట్టున్నాడు"

"వాడు ఒట్టి అల్లరివాడై పోతున్నాడు" అని నీరసంగా నిట్టూర్చింది లక్ష్మి. కాస్సేపాగి ఆమె రవణను దగ్గరగా తీసుకొని తల నిమురుతూ"బావను పెళ్ళిచేసు కొంటావు కదూ?" అంది.

పెళ్ళిఅంటే ఏమిటో తెలియని రవణ "వూ" అంది. లక్ష్మి కనుకొలకులు నీటితో నిండాయి.

తలుపుచాటున నిలబడి సంభాషణ అంతా వింటూన్న సుభద్రమ్మ కోపంతో నిప్పు తొక్కిన దానిలా చిం దు లు తొక్కింది. ఇప్పటిర్జి చి మాటలతో మచ్చిక తన కూతురుని చేసుకొంటోంది ఆడబడుచు అని కోపంతో ఏమైనా యీ సంబంధం చెయ్యకూడదని నిశ్చయించుకొనియింట్లోకి నడిచింది సుభద్రమ్మ.

ఆరోజు సాయంత్రం లక్ష్మి కన్ను మూసింది. కోరికను తెలియజేసిందుకు మాటలు పెగలిరాక—పొంగుకు వస్తున్న దుఃఖాన్ని దిగమింగు కొంటూ..... దిగాలుగా కూర్చొన్న తండ్రినేసి.... కొడుకునేసి చూస్తూ బరువుగా కన్ను మూసింది.

పన్నెండు రోజులు గడిచాక సుబ్బారాయుడుగారు కూతురు పోగా మిగిలిన ఒక్క మనుమణ్ణి తీసుకుని స్వగ్రామానికి బయలుదేరారు.

లక్ష్మి తన కూతురితో అన్నమాటలు సుభద్రమ్మకు పదేపదే జ్ఞాపకం రా సా గా యి. ఏమయినా తన కూతురుకు యీ సంబంధం చెయ్యకూడదనే పట్టుదల ఎక్కువయింది.

ఒకనాడు సుభద్రమ్మ యీ సంగతి పరంధామయ్య దగ్గర అంది. "కృష్ణమూర్తికి అమ్మాయినిస్తే ఎలా వుంటుందని"

"బాగానే వుంటుంది" అన్నాడు పరంధామయ్య చదువుతున్న పేపరు మీద నుంచి దృష్టి మరల్చకుండా.

"బాగానే వుంటుంది! ఎందుకు బాగుండదు?....అయిన కాడికి అందరూ కలిసి దానిమెడకు ఉరివేస్తూంటే ఎందుకు బాగుండదు?...."కళ్ళల్లో అగ్నిజ్వాలలు రగిలాయి.

పేపరుమీద నుంచి దృష్టి మార్చి పరంధామయ్య భార్య వంకచూస్తూ "....అయినా ఎప్పటి సంగతో యిప్పుడు అనుకోవడ మెందుకు? ఇద్దరూ ఎదగాలి.... పెళ్ళి చేసికోవాలి. అప్పుడుకదా యీ మాట అనవలసింది" అన్నాడు అనునయంగా.

"ఏమైనా సరే! నా కూతురికి మేనరికం కాకూడదు."అంది సుభద్రమ్మ ఖండితంగా అమె తీరుచూసి పరంధామయ్య తనలోతాను మెల్లగా నవ్వుకొన్నాడు.

రవణను—కృష్ణమూర్తిని బడిలో కి పంపారు. ఇద్దరు కలసి చదువుకోవడం.... కలసి మెలసి వుండటం సుభద్రమ్మకు భరింపరాని దయ్యేది. ఒకటి రెండు సార్లు కూతురిని మందలించినా—అందుకు ఆమె నవ్వి "ఇక అలా చెయ్యను లేవే! అమ్మా!"అనేది.మళ్ళీ రవణ కృష్ణమూర్తితోనే కలసిపోయేది. పెద్దల కోపతాపాలు పిల్లలకు ఏ మర్థమౌతాయి?

మళ్ళీ సుభద్రమ్మ భర్తతో ఫిర్యాదు చేసింది. పరంధామయ్య భార్యను అనునయంగా మందలించి పోయాడు. కాని ఆమె పెట్రి ఆవేశంతో రెచ్చిపోయింది. పరిస్థితులు విషమించేలాగున్నాయని భయపడ్డాడు పరంధామయ్య. అటు తండ్రికో తన భార్య ఉద్దేశ్యం చెప్పలేకా—ఇటు భార్యను సమాధానపరచలేకా సతమతమయ్యాడు పరంధామయ్య చివరకు ఎలాగైనేనేం పరంధామయ్య భార్యను మంచిమాటలతో లాలించి పూరడించగలిగాడు.

పిల్లల చదువుల గడబిడతో ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. లక్ష్మి భర్త శంకరమూర్తి తన భార్యమీద వున్న అవాజ్య ప్రేమవల్ల మళ్ళీ పెళ్ళి చేసుకోక—ఉన్న ఒక్క కొడుకును తాతగారి బాధ్యతకొదిలి వదిలి ఒంటరిగా జీవితం గడుపుతున్నాడు.

రవణ ఆ సంవత్సరమే స్కూలు ఫైనలులోని వచ్చింది. కృష్ణమూర్తి ఒక సంవత్సరం స్కూలుఫైనలు పరీక్ష పోగొట్టుకొని మళ్ళీ చదువుతున్నాడు. రవణ కృష్ణమూర్తుంటే ఎంత చనువు చూపించినా—పరిస్థితుల దృష్ట్యా కృష్ణమూర్తి ముఖాన్నంతా ఆ మె కు దూరంగా వుంటున్నాడు. సుభద్రమ్మ అతనిపట్ల చూసే నిరాదరణను అతనిలో వుండే సహనం క్రమే పే అసహ్యంగా మారసాగింది. జాలయ్య చూపే ఆదరణలో ఆ అసహ్యాన్ని మరవడానికి ప్రయత్నించేవాడు కృష్ణమూర్తి.

ఒక రోజు కృష్ణమూర్తిని పలకరించా

(మిగతా 4వ పేజీలో)

కొలంబో ప్రణాళికా సహాయ కార్యక్రమం క్రింద భారత ప్రభుత్వం ఆసియా దేశాలకు 120 లక్షల రూపాయల మేరకు సాంకేతిక సహాయం అందజేస్తుంది. ఈ సహాయంలో భాగంగా న్యూఢిల్లీలోని లేడీ సర్విన్ కాలేజీలో రెండేళ్ళ హోమ్ సైన్స్ కోర్సులో శిక్షణ పొందుతున్న సింహళ నేపాలీ విద్యార్థినులను పై చిత్రంలో చూడవచ్చు.

"గడ్డంలోని అంతరార్థం"

తాళ్ళూరి నరశింహారావు

గడ్డమున్న మనుష్యుని చూడగానే మనకనేక భావాలుకలుగుతాయి. "గడ్డం" వారని "దాడి"వారని, యింటి పేరున్నప్పటికిని అయింటి వారందరికీ గడ్డాలుండవు. బహుశా ఆ యింటి మూలపురుషుడికి గడ్డముండెనో ఏమో చెప్పలేము.

దేవుడికి మ్రొక్కుకున్నవారు, భార్య గర్భవతిగనున్నవారు, జబ్బుచేసి కోలుకున్నవారు, శుభవారానికి తిథి వారనక్షత్రములు కుదరని పూర్వాచార పరాయణులు, ఏదోఒక కార్యాన్ని సాధించటానికి దీక్ష వహించినవారు, దేశత్యాగమొనర్చి చాలాకాలమునకు తిరిగివచ్చినవారు, యోగాభ్యాస పరులు, ఆధ్యాత్మిక చింతనా పరులూ, వైరాగులు, ముసలివారు, ముసల్మాన్ సోదరులు సాధారణంగా గెడ్డాలు పెంచుకుంటారు.

నిత్యశుభవరంతో గడ్డం మాయకుండా ఉంచుకోవడమే అందమని భావించే యీ నవనాగరిక యుగంలో గడ్డాన్ని పెంచటం ఒక "పోకు" అని భావించిపెంచే వారు కూడా లేకపోలేదు.

నేటి నవనాగరికులకు కాస్త గడ్డం పెరిగితే ఏమీ తోచక అంతా అయోమయంగా కనబడుతుంది. తక్షణమే క్షౌరశాలకు (సెలూన్) పోయో స్వయంక్షవరం చేసుకునో లేక మంగలిని యింటికి రప్పించుకుని క్షవరం చేయించుకునో ఆ వెంట్రుకలను తీసివేస్తేనేగాని నిద్రపట్టదు.

ఏమైనా మన హిందువులు స్వాభావికంగా నిరాడంబరులు. శరీర సౌందర్య పోషణకై అట్టే తాపత్రయ పడకపోవటం చేత మొలచిన గడ్డాలుగలవారిని తరచు చూస్తూ ఉంటాము. అయితే పాశ్చాత్యులలో యిల్లాంటిది కనబడదు. ఒక క్యాథలిక్కు పాధరీలు తప్ప గడ్డాలున్నవారు వారిలో చాలా తక్కువ.

పూర్వం ఫ్రెంచిరిపబ్లిక్ మాతనాధ్యక్షుడైన డోమరుకు చతురాకారంగా వున్న గడ్డముండేదట! అతని కొక్కనికే కాదు.అతడు నియమించుకొన్న ఫ్రెంచి రిపబ్లిక్ రాజ్యాంగ సభా ముఖ్యసదస్యులందరికీ అవేవిధమైన గడ్డాలుండేవట! దాన్నిచూసి ఆనాడు ఫ్రాన్సులో చతురాకారంగా గడ్డాలు పెంచుకోవటం ఒక బ్యాడ్జిగా పరిగణించి, ప్రజలందరూ గడ్డాల పిచ్చిలో పడ్డారట. ఎవరో ఒకరు నలుగురి నాకర్షించే పనిని చేస్తే దాన్ని అంధగజన్యాయంగా అనుకరించటమే మానవుని స్వభావం కదా!

గడ్డాలలో అదేమి విశేషమున్నదో అర్థమగుటలేదు. ప్రాచ్య పాశ్చాత్య దృక్పథాలకు గడ్డమే సరిహద్దులాగుంది. యోగికి యోధునికి యున్న భేదం గడ్డంలో కేంద్రీకరించబడింది. గడ్డంలో వున్న తత్వాన్ని గ్రహింగజాలని మనం పెద్దలకున్న ఛాందసాల్లో అదొకటని అనుకుంటాము. గడ్డాలున్న వారిలో మనకు తాతయ్యల పోలికలు కనబడుతాయి. క్రైస్తవుల మతగ్రంథమైన బైబిల్‌లో వచ్చే పాత్రలన్నిటికి గడ్డాలున్నాయి. మన ఋషులంతా గడ్డాలున్నవారే. ప్రపంచంలో నున్న పెద్ద పెద్ద మతాలన్నిటికిమన ఆసియాఖండమే సూతికా గృహము. ఒక్క బుద్ధభగవానుడు తప్ప, మిగిలిన మత స్థాపకులందరూ గడ్డాలున్నవారే. బుద్ధునికి గడ్డముండెనో లేదో చెప్పలేకపోయినా అతని విగ్రహాల్లోనూ. చిత్ర పటాలలోను గడ్డమున్నట్లు కనబడదు. ఒక్క మత స్థాపకులే కాదు మత శాఖలను ఏర్పాటు చేసిన "జ్విన్‌గ్లి""కాల్విన్" లాంటివారు కూడా మంగలి కత్తిని బహిష్కరించినట్లు కనబడుతుంది

గడ్డం మహత్వపు లక్షణమేమో! గాంభీర్యానికి, యోగ్యతకు,అనుభవానికి గడ్డము బాహ్య చిహ్నమేమో! ప్రజల నుద్ధరించ ఉద్దేశించిన మహనీయులు పైకి యే కొద్దిమందియో తప్ప మిగిలిన వారందరూ గడ్డాలున్నవారే. రిక్షా కాబ్యాల్లో ప్లేటో అనే వేదాంతి, సోషోక్లిస్ అనే నాటక కర్త, తుదకు కేవలం కవియైన హోమర్ కూడా గడ్డములున్నట్లు గానే చిత్రించబడ్డారు.

కమ్యూనిస్టు ప్రవర్తయైన కారల్ మార్క్సుకు గడ్డమే లేకపోతే తనకన్నా ఎన్నోరెట్లు సమర్థుడైన లాస్‌సెల్ కంటె గొప్ప గౌరవాన్ని కొలమంది అనుచరులను సంపాదించుకోలేకపోయేవాడేమో. టాల్‌స్టాయ్ గడ్డం రష్యాలో మాతన మత విజృంభణకు మూల కందమయింది. రవీంద్రనాథ్ టాగూర్ జ్ఞానారణ్యమంతా వారి గడ్డంలో దాగిఉందేమో! గడ్డంలేకుండానే జగద్గురుమీద తమ గొప్ప ప్రభావాన్ని ప్రదర్శించేసినవారుమహాత్మా గాంధీజి ఒక్కరే.

పాశ్చాత్య ప్రపంచం యోధులను పుట్టినిల్లని అంటారు. యోధాగ్రేసరులెవ్వరూ గడ్డమంటే అసహ్యించుకొనేవారు లాగానే కనబడుతుంది. అలెగ్జాండర్ తన సైనికులు గెడ్డాలను పెంచుకుంటే, శత్రువులు వాటిని పట్టుకుని లాగి వశపర్చుకుంటారేమోనని భయంచేత వాళ్ళకు గెడ్డములు పెంచరాదని ఉత్తర్వులు జారీచేసాడుట! పీటర్ తన రాజ్యంలో గడ్డాలపై పన్నుకూడా విధించాడుట! మన అక్బర్ చక్రవర్తి రుమూరుడు సలీంకు గడ్డమంటే పడేదికాదుట. నెపోలియన్, సీజర్‌లు గడ్డాలు పెంచక క్షౌరం చేయించుకునేవారట!

గడ్డంలో ఏదో మర్మముంది. ముఖంలోని తీవ్రతను యేర్పాటుచేసే శక్తి దానికుంది. గడ్డమొక మాయావేషానికి కూడా ఉపయోగపడగలదు. గడ్డాలున్న వారంతా యోగ్యులని భ్రమపడరాదు. ఇల్లాంటి గడ్డాన్నే ధరించుకొని, అజ్ఞాని, క్రూరుడు, గర్విష్టి అయిన"రాస్పుటిన్" అనే రష్యాకర్షకుడు రష్యా ప్రభుత్వానికి సింహస్వప్నమై, దానినాశనానికి కారణభూతుడై గొప్ప రాజకీయ నాయకుడయ్యాడు.

గడ్డమింతటిమహాకార్యంచేయకలదా అని ఆశ్చర్యపడ నక్కరలేదు. జగన్మోహినియైనక్లియోపాత్రానాసికానేత్రాల చలనంలో రవంతయైన లోపడియుండియుంటే ప్రపంచ ఇతిహాసమే తారుమారయి యుండేది.

ఒకనికి గడ్డం ఆధ్యాత్మిక చిహ్నం అది లేకపోవటం, పాపించికం, పాంచభౌతికం, గడ్డం యోగిలక్షణం; అది లేకపోవటంయోధలక్షణం. గడ్డంబ్రాహ్మణ్యం సాత్వికం; అదిలేకపోవటం, క్షాత్రం, రాజసం; గడ్డం వైదికం, ఛాందసం; అదిలేనిది యోగం, "నీటు"

తాతకని బ్రతుకులు

'ఫణేంద్ర'

రైలు కూత కూసింది. గంట మ్రోగింది. గార్డు విజిల్ ఊదాడు. "నేను వెళ్ళొస్తానమ్మాయి" అన్నాడు విశ్వనాథం. ఆయన కళ్ళల్లోకి నీరు తిరిగాయి. "మంచిది నాన్నా" అంది సుధ కిటికీలోంచి బయటకు చూస్తూ. ఆమెకు ఏదో తెలియని దుఃఖము ఆవరిస్తోంది. "ఇంక ఉంటానోయ్" అన్నాడు అల్లుడిని చూచి విశ్వనాథం అల్లుడుమాట్లాడకుండా సీరియస్‌గా సిగరెట్ తాగుతున్నాడు, నెమ్మదిగా రైలు కదిలింది. "డబ్బు త్వరలోనే పంపుతాను" అన్నాడు విశ్వనాథం తిరిగి. "తొందర లేదు లెండి" అన్నాడు అల్లుడు మర్యాదగా రైలుచకచక ప్లాట్ ఫారం దాటి వెళ్ళి పోయింది. విశ్వనాథం కనుచూపు మేరదాటేంత వరకు రైలు నుచూచి నెమ్మదిగా స్టేషన్ నుండి బయటపడ్డాడు.

కూతురుని అత్తింటికి పంపించానన్న ధైర్యముగా ఉన్న అతని కేదో దుఃఖముగా వెలితిగా ఉంది. అల్లుడికి త్వరలో డబ్బు పంపాలి. ఈ నెలాఖరులోగా పంపాలి. విశ్వనాథానికిచాల ఆనందముగావుంది. గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు. తనకున్న సమస్యలన్నీ పరిష్కారమైనట్లు ఫీలై పోయాడు. అరవై నాలుగు సంవత్సరాలలో ఎప్పుడు అనుభవించని సుఖం ఇప్పుడు అనుభవిస్తున్నాడు. విశ్వనాథానికి ఏదో బరువు తగ్గినట్లనిపిస్తోంది. గతం రోజులు గుర్తుకు వచ్చాయి. గత జీవితములోని కొన్ని ప్రతిబింబాలు కనబడ్డాయి. కళ్ళకుకట్టినట్లు గతమంతా కనబడింది.

విశ్వనాథానికి ఆరుగురు ఆడపిల్లలు ముగ్గురు మొగపిల్లలు. ముగ్గురు ఆడపిల్లల తరువాత ముగ్గురు మొగపిల్లలు తరువాత ముగ్గురు ఆడపిల్లలు కర్మిమ సంతానం ముగ్గురు కొడుకుల చదువులు, నలుగురి కూతుళ్ళ వివాహాలు అయిపోయే సరికి విశ్వనాథం అస్తిహరించి పోయింది. సర్వీస్ అయిపోయి రిటైరైపోయాడు.

పెళ్ళికిఎదిగి కూర్చున్న ఇద్దరి ఆడపిల్లలనేసి చూచినప్పుడు ఏదో తెలియని బాధనుపొందేవాడు.వాళ్ళకు పెళ్ళిఎలా చేయాలో తెలియక తికమక పడేవాడు తాను రిటైరై సంపాదిస్తున్న, పెన్షన్ అంతా తిండికే సరిపోతుంది. అసలుమిగలడములేదు. కనీసం ఆరేడువేలుకావాలి. రెండు పెళ్ళిళ్ళు చెయ్యాలంటే డబ్బు ఎవ్వరిస్తారు. ఎక్కడ నుండితాను తెస్తాడు? ఏవిధంగా పెళ్ళిచేస్తాడు. ఈ ప్రశ్నలు ప్రతినిమిషం విశ్వనాథం బుర్ర వగల గొట్టేవి. పలుచని తెల్ల జుట్టుతో, మడతలు పడబోతున్న శరీరంతో, చూపు తగ్గిన కళ్ళతో, ప్రతి నిమిషం విశ్వనాథం బాధ పడే వాడు. అతని బాధను వ్యథను వంచుకొనేవారు లేరు. కొడుకులు ఆయనకేమి ఇవ్వరు. ఆయన దగ్గర విలువైన ఆస్తి లేదని అందరు దూరమై పోయారు. కొడుకుల నేమి అడగడు.

చిట్టచివరకు ఆయన కోర్కె ఫలించింది ఆయనఆశయాలు నెరవేరాయి. హైదరాబాద్‌లో ఎందుకు పనికిరాదని అనుకుంటున్న స్థలానికి మంచి విలువ వచ్చింది. ఎనిమిదివేలకు ఆస్థలం అమ్మి సంతోషంతో పెళ్ళి చేశాడు. ఆపెళ్ళికి పెద్దలుబాగా కొడుకులు వచ్చి వెళ్ళిపోయారు. విశ్వనాథం చివరి కోరిక నెరవేరింది.

విశ్వనాథానికి ఇప్పుడు ఎటువంటి బాధలేదు. తనకి కొడుకులు డబ్బు ఇవ్వక పోయిన ఫరవాలేదు. తానింకా ఒకటి రెండు సంవత్సరాలు ప్రైవేట్ ఉద్యోగం చెయ్య గలడు. పెన్షన్ వస్తుంది. తాను ఆకలితో మాడవలసిన కాలంరాదు. తన జీవితములో కష్టాలు తొలగి పోయాయి. తాను జీవితములో విజేయుడు.

విశ్వనాథం ఏమరుపాటుగా రోడ్డు మీద నడుస్తున్నాడు. అంతులేని ఆనందం అతనిని ఆవిధంగా పిచ్చిగా నడపిస్తోంది. "అమ్మ" అని అరచాడు. విశ్వనాథం బజామొత్తం ఒక్కసారి వెనక్కి తిరిగింది. కారుదూరంలోపోయి ఆగింది.

విశ్వనాథం చుట్టూరా అందరుమూగారు. కొందరు ఆయనను జాగ్రత్తగా ఒక కారులో హాస్పటల్‌కు తీసుకు వెళ్ళారు. తరువాత ఆయన జేబులో ఉన్న డైరీని బట్ట ఆయన ఇంటికి మనిషిని పంపారు.

* * *

ఫోన్ చాలావిసురుగా తిరుగుతోంది డాక్టర్ దళవరి కళ్ళాద్దాల లోంచి ఎక్స్‌రే పరిశీలించ సాగాడు' విశ్వనాథం భార్య రంగమ్మ దూరంగా నిల్చుంది. పెద్దకొడుకు డాక్టర్ ఎదురుగుండా కుర్చీలో కూర్చున్నాడు. ఆఖరివాడు గుమ్మం దగ్గర నిల్చుని నడవలోకి చూస్తున్నాడు. రెండవ వాడు రాలేదు. డాక్టర్ ఒక్కసారి గొంతు సవరించు కున్నాడు. "కుడికాలు తీసేయాలి" అన్నాడు ఒక్కసారి. పిడుగు

(మిగతా 5వ పేజీలో)

నాగార్జున క్షేత్రం-4

నాగార్జున క్షేత్రంలో చూడవలసిన విశేషాలు అనేకం.

అశ్వమేధ ఘట్టం

అశ్వమేధయాగం చేసిన చోటు ఇది క్రతువు చేసిన చితిపేరు కూర్మచితి. ఈ చితి కూర్మాకారంలో ఉంటుంది. దీనికి తూర్పున ఉన్న చతుర స్రాకారపు నిర్మాణం ఆహవీయాగ్ని అవబృథ స్నాన కూపం ఉన్నది. ఈ కూపంలోతు 5 అడుగుల 9 అంగుళాలు దీనిని బట్టి ఈ యజనం చేసి అవబృథ స్నానం చేసిన వ్యక్తి ఎత్తు 5 అడుగుల 9 అంగుళాలని ఊహించవచ్చు. క్రతువులో వధించబడిన అశ్వం అస్థిపంజరం తాలూకు అవశేషాలు ఇక్కడ దొరికినవి.

ఇక్కడ త్వష్టకాలలో బయటపడిన బ్రాహ్మణ దేవాలయాల నిర్మాణ పద్ధతి ఒక ప్రత్యేక విశేషాన్ని తెలుపుతూ ఉన్నది. దక్షిణ దేశంలో ఒక ప్రత్యేక నిర్మాణ శిల్పంతో నిర్మితమైన తొలి బ్రాహ్మణ దేవాలయాలు ఇవేనన్న విషయాన్ని తెలుపుతూ ఉన్నది.

నాగార్జున విశ్వవిద్యాలయం

ఇక్కడ త్రవ్వకాలలో నాగార్జున విశ్వవిద్యాలయం వెలికి వచ్చినది. ఈ విశ్వవిద్యాలయంలో అధునాతన విశ్వవిద్యాలయాలలో ఉండే సౌకర్యాలన్నీ కానవస్తున్నవి. విద్యార్థుల కొరకు పరుపులూ గదులూ, భోజనశాలలు ఇత్యాది వసతులన్నీ ఉన్నవి. సెప్టిక్ లెట్రీన్ కూడా ఉన్నది.

నాగార్జున లోయకు మధ్యగా విజయపురి రాజధాని పట్టణం ఉన్నది. దీనికి తూర్పుగా అనేక బౌద్ధారామాలు, విహారాలు నిర్మింపబడినవి. ఈ బౌద్ధ రూపాలను యథాతథంగా నిర్మిస్తారు. నిర్మాణాలన్నిటి లోకి అత్యంత గంభీరమైనది ప్రధానమైనది. మహాస్తూపము. బంగారు పాత్రలో ఉంచిన బుద్ధుని దేహావశేషం ఒకటి. ఈ మహాస్తూపమందు నిక్షిప్తం చేయబడినదని చెబుతారు. ప్రతి బౌద్ధారామంలోను,ఒక విహారము, ఒకటి లేక రెండు చైత్యములు, ఒక స్తూపము, ఉంటవి. విహార మనగా బౌద్ధ శ్రమణుల నివాసనివేశనము. ఇది చతురస్రాకారంలో ఒక పెరటివలె ఉంటుంది. చుట్టూ ఇటుకల గోడలు ఉంటవి.

బౌద్ధ భిక్షువులు ఈ ప్రదేశములో సమావిష్టులై ఆధ్యాత్మిక విశేషాలను చర్చించేవారు. క్రీస్తు తరువాత మూడవ

బెల్లంకొండ రామదాసు

శతాబ్దాంతంలో ఇక్ష్వాకుల రాజ వంశం పతనమైంది. ఇందుకు ముఖ్యకారణం విదేశ రాజుల దండయాత్రలు వసుసేనుని నాయకత్వాన అభీరులు ఇక్ష్వాకులను జయించినట్టుతెలుస్తున్నది. అభీరులు కూడా ఇక్కడ ఎక్కువ కాలం ఉన్నట్టుతోచదు. మరొక శాసనాన్ని బట్టి సింహవర్మ అనేరాజు,కడపటి ఇక్ష్వాకుల రాజయిన రుద్రపురుషదత్తుని జయించినట్టు తెలుస్తున్నది, సింహవర్మ బహుశః పల్లవ రాజయి ఉండవచ్చు. ఆ తరువాత ఇక్ష్వాకుల రాజవంశాన్ని గురించిన వివరాలేమి తెలియరావడం లేదు.

ఇప్పుడు నాగార్జున కొండపైన ఒక మ్యూజియం నిర్మిస్తున్నారు. ఈ శిల్పావశేషాలన్నిటిని చేరవేస్తారు. కొన్నిటి ప్రతిరూపాలను యథాతథంగా నిర్మిస్తారు.

చైనాలో కార్మిక సంఘాలు పార్టీకి బంట్లు

సర్వే సర్వత్రా కార్మిక సంఘాలు కార్మిక సంక్షేమం కోసమే పాటు పడతాయి. కాని, కమ్యూనిస్టు చైనాలో పరిస్థితి యిందుకు పూర్తిగా భిన్నం, కార్మిక సంక్షేమం గాక, పార్టీ విధానాలను ప్రచారం చేయడమే అక్కడి కార్మిక సంఘాల ప్రధాన బాధ్యత.

అంతేకాదు, నేటి చైనాలో కార్మికుల ఆంతరంగిక వ్యవహారాలలోకూడా సంఘాలు జోక్యం కలుగ చేసుకుంటున్నాయి. చైనాలో కార్మికునికి ఆంతరంగిక జీవనమంటూలేదు. ప్రతివిషయమూ పార్టీకి తెలియ వలసిందే. పార్టీయిందుకు కార్మిక సంఘాలను బంటులుగా ఉపయోగించు కుంటుంది కార్మికుల ఆంతరంగిక జీవనంపై ఆ సంఘాల నిఘా ఉంటుంది.

చైనాలో కార్మిక సంఘాలు పార్టీ ప్రయోజనాలుగా పనిచేస్తాయని బాహాటంగా అంగీకరింపబడింది "యెయిలీ వర్కర్స్" అనే పెకింగ్ పత్రిక 1961 సెప్టెంబర్ 19వ తేదీనాటి సంచికలో యిలా వ్రాసింది: "కార్మిక సంఘాల నాయకత్వం పూర్తిగా పార్టీ చేతుల్లో వుంది. కార్మిక సంఘాల పాత్రి పార్టీకి సహాయకారిగా వుండడమే.

ఉద్యోగులూ, కార్మికులను గురించిన పూర్తి సమాచారాన్ని సేకరించడం చైనాలో కార్మిక సంఘాల విధులలో ఒకటి. కార్మిక సంఘాల పనిలో యీ ముఖ్యమైన అంశాన్ని గురించి "యెయిలీ వర్కర్స్" పత్రిక 1962 అక్టోబరు 27వ తేదీ సంచికలో ప్రస్తావించబడింది.

కార్మికుల కుటుంబాల వ్యవహారాన్ని టినీ కార్మిక సంఘాలు పర్యవేక్షిస్తాయి. వివాహాలు గూడా కార్మిక సంఘాలంటే పార్టీ అనుమతితో జరుగవలసింది.

కార్మికులజీవనంపై పార్టికి ఎంత అదుపు వుందో చైనా కార్మిక మంత్రిత్వశాఖకు చెందిన కార్మిక రక్షణ శాఖ యిటీవల ప్రకటించిన నిబంధనావళిని పరిశీలిస్తే తెలుస్తుంది. పెకింగ్ లోని కుంగ్—పావ్—జి—పావ్ పత్రికా సంపాదకుడు ఆ నిబంధనలకిచ్చిన వ్యాఖ్యానాలు మరి అసక్తిజనకంగా వున్నాయి అవి1962 డిసెంబరు 19వ తేదీ సంచికలో ప్రశ్నోత్తరాల రూపంలో ప్రచురితమయ్యాయి.

స్వగ్రామం వెళ్లడానికి సెలవుపెట్టాలంటే కార్మికులు పాటించ వలసిన నిబంధనలేమిటి? అన్న ప్రశ్నకు పై పత్రికా సంపాదనకిచ్చిన సమాధానం యిది:

"స్వగ్రామం వెళ్లడానికి సెలవు పెట్టాలంటే క్రింది మూడు నిబంధనలూ పాటించవలాలి.

1.మధ్యలో అంతరాయం లేకుండా ఆ కార్మికుడు కనీసం పూర్తిగా ఒకసంవత్సరం పనిచేసి వుండాలి.

2. అతడు తల్లిదండ్రులతో నూ, భార్యతోనూ కలసి వుండరాదు. అతడు తల్లిదండ్రులతో కలసిఉంటే, ఆ యింట భార్య వుండరాదు.

3. ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాల్లో అతడు తన కుటుంబంతో గత పరామర్శ మరో పళ్ళకు ఆ పత్రికా సంపాదకుని సమాధానం యిది:

"కార్మికుడు తన భార్యతో కలిసి ఒకే యింట వుంటే, అతనికి స్వగ్రామం వెళ్లడానికి సెలవుయివ్వరు. ఈ విధంగా సెలవు మంజూరు చేస్తే, చాలమందికి సెలవు యివ్వవలసి వస్తుంది. ఇందువల్ల ప్రభుత్వానికి నష్టం వస్తుంది. భారం పెచ్చుతుంది. పరిస్థితులు మారేవరకూ, యీ సమస్యా పరిష్కారం ఆగవలసిందే.

భార్యాభర్తలు వేర్వేరు స్థానాలలో పనిచెస్తూ వున్నప్పుడు వారిలో ఒకరికి సెలవు యిస్తే, రెండో

గ్రహస్థితి

వృషభంలో బు ధ, శుక్రులు, మిథునంలో రవి, రా హు వు లు, సింహంలో కుజుడు, ధన్సులో కేతువు, మకరంలో వక్రీ శ ని, మీనంలో గురువు, మీన, మేష వృషభ, మిథు నాలలో చంద్రుడు.

ఈవారం గ్రహబలం

16-6-1963 మొదలు 22-6-1963 వరకు

మేషం

(అశ్వని, భరణి, కృతిక 1)

మీరు ఎంత శ్రమపడితే అంత ఫలితం దక్కుతుంది. అల్పులను దగ్గరకు చేర్చ కండి చానివల్ల మీ పేరు ప్రతిష్టలకు భంగం కలుగవచ్చు అధికారులను మంచి చేసుకుని ఇతరులకు సహాయం చేస్తారు. ప్రత్యక్షంగా ధనరూపక లాభాలు కన్పిం చక పోయినా ఇతర విధంగా మేలు కల్గుతుంది. కుటుంబంలో స్వల్ప కలహాలు వచ్చి సర్దుకుంటాయి. బాయాదుల వల్ల స్థిరాస్తికి సంబంధించిన చికాకులు కలుగ వచ్చు కమీషన్ స్పెక్యులేషన్ జేరాలు అనుకూలించును వారాంత మం దు సంతోష వా ర్తలందుతాయి. పిల్లల ఆరో గ్యాన్ని గురించిన జాగ్రత్త అవసరం వివాహ జయం కల్గుతుంది. పాడిపంటలు తృ ప్తి గా ఉండును వైవబలంతో ప లో టూ రాకుండా జరుపుకుంటారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాకరమైన లాభాలు పొందుతారు. ఉద్యోగంలో అ శ్రద్ధ కల్గుతుంది. పిల్లల వల్ల ఖర్చులు పెరుగుతాయి.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి మృగశిర 1,2)

కొన్ని కారణాల వల్ల ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభిస్తారు. అధికారు లతో వ్య వ హ రిం చే టప్పుడు మాట నిదానం అవసరం మీ నిజాయితీ వారు శంకించ కుండా చూచుకోండి ఆ దా యంలో చెప్పుకోతగిన మార్పులుండవు. ఖర్చులు మాత్రం ఎక్కువగా పెరుగు తాయి, అందరిని నమ్మి డబ్బు లా వా దేవీలు పెట్టుకోకండి మి మ్ము ల ను మోసంచేసే బంధువులు దగ్గరికి చేరు తారు. తీర్థయాత్రలు, దేవతాదర్శన ప్రాప్తి లభిస్తుంది. పిల్లల పై విద్యను గురించిన ప్రయత్నాలు ప్రారంభిస్తారు. వ్యవసాయపు పనులకు కొద్ది అంటకాలు కల్గును. అగ్రిమెంట్లకు వ్రాతకోతలకు ఆలస్యమగును. బంధువుల ఆరోగ్యాలు బాగుండవు. వారం మధ్యలో ఉత్తరపు దిక్కునుండి సంతోష వార్తలందుతాయి వృత్తి వ్యాపారాలు ఉత్సాహంతో జరుపుతారు. ఉద్యోగంలో ప్రోత్సాహ ముంటుంది.

మిథునం

(మృగశిర 3,4, ఆరుద్ర పునర్వసు 1,2,3,)

మీ కార్యకలాపాలకు అ ధి కా రుల సహాయముంటుంది. ప్రతి విషయంలో ఇరుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడవలసి ఉంటుంది. స్వంతంగా ఏ నిర్ణ యము చేయలేరు. ఉష్ణాదిక్యం వల్ల కంటికి అనారోగ్యం చేయవచ్చు భార్య వర్గ కుటుంబాలలో కొన్ని చికాకులు వచ్చును. వాటిని సర్దుబాటు చేయుటకు మీకు శ్రమ కల్గును. సంఘ రాజకీయా ల లో మీయందు గౌరవం విశ్వాసం పెరుగుతుంది. చేతికందిన డబ్బు ఇతరు లకు సహాయం కో సం ఖర్చుచేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. కమీషన్, ఇన్సూరెన్సు, వ్యాపారులు మీ అంచనా ప్రకారం సాగిపోతాయి. పితృ ఆరోగ్యం ఆందో ళన కల్గించును. వృత్తి వ్యాపారాలు చిక్కులు తొలగి ముందుకు పోగల అవ కా శా లు కన్పించును. ఉద్యోగంలో అనుకూలతలుంటాయి.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, అశ్లేష)

అవసరమైన బాధ్యతలు పెం చు కుంటారు. ఇతరుల పనులుచేసి పెట్టడం వలన ఆనందం మ కు కావలసినది అందరూ మెచ్చుకోవడం గోరవించడం మాత్రమే దాని వల్ల మకు వచ్చేలాభం ఉండదు. పైగా చేతి సొమ్ము కూడా ఖర్చుచేస్తారు. వివాదాలలో ఒక పక్షం అభిమానం చూపి రెండవ పక్షం వి రోధం తెచ్చుకుంటారు. వ్యవసాయపు ప ను లు ప్రారంభించే ప్రయత్నాలు చేస్తారు. ప శు వు లు వాహనాలు కొంటారు. బాగస్తులతో సంప్రదింపులు జరుపుతారు. కుటుంబంలో విసుగుదలగా మాట్లాడి భార్యా పిల్లలకు కోపం తెప్పి స్తారు. అధికారులను దర్శించడం వాయిదా వేసుకోండి. ఆదాయంలో చెప్పుకోదగిన మార్పులుండవు. పిల్లల వల్ల ఖర్చులు పెరుగుతాయి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును ఉద్యోగంలో తీరిక ఉండదు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1,)

ఈ వారంలో శుభకార్య నిర్వహణ ప్రయత్నాలు చేస్తారు. దీన్ని గురించి ఒకరిద్దరు స్నేహితులతో ప్రయాణాలు చేస్తారు. నూతన మార్గాలలో ఆదాయం పెంచడానికి అవకాశాలు కన్పించును. బంధుమిత్ర వృద్ధి కల్గుతుంది. స్పెక్యు లేషన్ వంటి ఆశలు పెరుగుతాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు అనుకూ లంగా పూ ర్తి అవుతాయి. మీరు శ్రమ పడకుండా నౌకర్లు మీ కార్యాలు చక్క పరుస్తారు. వివాదాలలో మధ్యవర్తుల సహకార ముంటుంది. విశోదకాలక్షేపం చేస్తారు. పిల్లల పై విద్యను గురించి ధన వ్యయము చేస్తారు. అధికారుల వంటి పెద్దలను కలుసుకుంటారు. వ్యా పా రంలో పెట్టుబడులు పెంచవలసి ఉ టు ది. ఉద్యోగంలో అనుకూల ఫలి ం లు పొందుతారు. 19 నుంచి ఆటం కాలు తొలగి పనులు చురుకుగా సాగు తాయి.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త, 1,2,)

గౌరవ మర్యాదలు అభివృద్ధి చెందు తాయి. విజ్ఞానాత్మక కృషి ఫలిస్తుంది. పిల్లల కళాశాల ప్రవేశ ప్రయత్నాలు ప్రారంభమౌతాయి. ఆదాయ వృద్ధి కనిపిస్తుంది. భ్రాతృవులను గు రిం చి ఖర్చు చేస్తారు. అధికారులను కలుసు కుంటారు. రాజకీయాలలో అం త స్తు పెరిగే అవకాశాలున్నవి. శుభ కార్యా లోచనలు జరుగుతాయి. మాతృవర్గ బంధువులలో అనారోగ్యం చేస్తుంది. శుభవార్తలు వినవచ్చు మాట మంచి తనంతో పనులు నెరవేర్చుకుంటారు. పెట్టుబడులు పెంచుతారు ఉత్సాహిక్యం చేయవచ్చు పశువులు, అభివృద్ధి చేస్తారు. పాడిపంటలు అభివృద్ధిగా ఉం డును వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును ఉద్యోగ ప్రయత్నాలు అను కూలించును ప్రయాణాలు చేయలేరు. స్పెక్యులేషన్ లాభించును. వారాంత మందు ముఖ్యమైన పని సాధించ కల్గు తారు.

తుల

(చిత్త 2,4, స్వాతి, విశాఖ 1,2,3)

పరిస్థితులు మెరుగుగా ఉంటాయి. ప్రాయోజిలాషుల, సలహాలతోడ్పాటు ఉంటుంది. మా త న కార్యక్రమాల యత్నాలు అనుకూలించును. ఆరో గ్యాలు బాగుంటాయి. ఆర్థిక ఇబ్బందు లుండవు చేతికి డబ్బు అందిఇవ్వసలసిన వారికి సర్దుబాట్లు చేస్తారు. వ్యవహారా లలో లోగడ ఉన్న ఇబ్బందులు తొల్గి పోతాయి. విద్యార్థులుచేసే ప్రయత్నాగి లకు పలుకుబడిగల వ్యక్తులు సహాయం చేస్తారు. గొప్పవారితో సంప్రదింపులు జరుపుతారు. స్పెక్యులేషన్‌లో నష్టం రాదు. దూరపు వార్తలు అందుతాయి. ఉత్సాహం చురుకుదనం పెరుగుతుంది కొందరు అనూహ్యపరులున్నా వారివల్ల కల్గేనష్టాలుండవు గౌరవవృద్ధి కల్గు తుంది. వృత్తి వ్యాపారాలలో అను కూలతలుంటాయి. ఉద్యోగంలో పనులు చక్కగా నిర్వహించగల్గుతారు.

వృశ్చికం

(విశాఖ 4, అనురాధ, జ్యేష్ట)

మీ ప్రయత్నాలు దైవబలంతో నెర వేరుతాయి. శత్రువులను లోంగతీయ కల్గుతారు. ఆదాయం బాగుంటుంది. ఖర్చులు పెరుగుతాయి. విద్యార్థులకు త్రిప్పలు ఎక్కువగా ఉంటుంది. బంధువు లకు ఉపకారాలు చేస్తారు. సభలు,సన్మా లలో పాల్గొంటారు. అభివృద్ధి కార్యా లకు పెట్టుబడులు పెంచుతారు. పిల్లల శుభ కార్యాలోచనలు నెరవేరుతాయి. వ్యవసాయపు పనులు ప్రారంభమవు తాయి. భూములు కవుళ్ళు కదపాలు ఇవ్వడం వ్రాయించడం పూ ర్తి అవు తాయి. భార్య ఆరోగ్యం కొ ద్ది గా అశ్వస్థత కల్గించును. ప్రయాణాలు చేయ లేరు. అధికారులతో సంప్రదింపులు జరుపు తారు. చోరులవల్ల నష్ట పడకుండా జాగ్రత్త పడండి వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును. ఉద్యో గంలో ప్రోత్సాహముంటుంది. 19, 20 లలో విందులలో పాల్గొంటారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరషాఢ)

ఆరిక విషయాలలో తృప్తికల్గుతుంది. మీరుకాదని వదులుకున్న పైకం చేతి కందుతుంది. వ్యవహారాలలో స్థిమితం కల్గుతుంది. బంధువులకు ధనరూపకమైన సహాయం చేస్తారు. సంగీత, సాహిత్యాల యందు అభిరుచి పెరుగుతుంది విద్యా ర్థుల ప్రయత్నాలు అనుకూలించును. పుణ్యకార్యాలలో పా ల్గొ ం టా రు. నూతన వ్యక్తుల పరిచయాలు చేస్తారు స్నేహితుల వివాదాలలో మధ్యవర్తిత్వం చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగు తుంది. కొందరికి సంతోషప్రాప్తి కలుగు తుంది.అన్ని విధాలా అనుకూలతలున్నా కొన్ని సమయాలలో అనవసరపు అను మానాలు పడుతూఉంటారు. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు లాభించును. పాడిసంపటలు తృప్తికలించును.కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో నూతన మా ర్గా లు ఆలోచిస్తారు. ఉద్యోగంలో సంతోష ముంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ2,3,4,,శ్రవణా,ధనిష్ట 1,2)

మీ ప్రయత్నలోపముండదు. కాని ఎప్పటికప్పుడు ఏదో సమస్య ఎదెర్కొన వలసివస్తుంది. దైవకృపవల్ల మీకు సమ యానికి సహాయం చేసే మనుష్యులుం టారు.కాని సందర్భాలలో విసుగుదలతో మాట్లాడుతారు. సుఖంగా కనిపించదు. కుటుంబంతో ఆరోగ్యాలు లోగడ కంటె మెరుగుగా ఉంటాయి. ఆర్థిక ఇబ్బందు లుండవు. పిల్లల కొరకు ధనవ్యయము చేస్తారు. విద్యార్థుల ప్రయత్నాలకు స్వల్ప ఆటంకాలు కనిపించును. శుభ కార్య నిర్ణయాలు జరుగుతాయి. సజ్జన సాంగత్యము లభిస్తుంది. ప్రయాణాలు చేస్తారు. వస్తువాహనాలు కొంటారు. బంధుమిత్రుల తగాయిదాలలో జోక్యం కలుగచేసుకోవలసివస్తుంది.వృత్తి వ్యాపా రాలలో చెప్పుకోతగిన అభివృద్ధి కన్పిం చదు. ఉద్యోగం మర్యాదగా సాగి పోతుంది. వారాంతమందు సంతోష వా ర్తలుంటాయి.

కుంభం

(ధనిష్ట 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

ఆర్థికంగా మీ ప్రయత్నాలు అనుకూ లిస్తాయి, భూముల కవుళ్ళకివ్వడం ఇతర లావాదేవీలు లాభించును. శుభసంతోష కార్యాలలో పాల్గొంటారు. దానధర్మా లకు డబ్బు ఖర్చుచేస్తారు.పిల్లలఆరోగ్యం వారి పురోభివృద్ధి అశాంతి కల్గించును. విద్యా ప్రయత్నాలు కలసివచ్చును. గ్రంథపఠనమందు, వినోద, విలాసాల యందు ఆసక్తి పెరుగుతుంది! నూతన వ్యక్తుల పరిచయం కల్గుతుంది. వివా దాలు రాజీ ప్రయత్నాలు చేయండి ఇరుగుపొరుగు వారితో పేచీలు వచ్చే సూచనలున్నవి. వృత్తి వ్యాపారాలలో గవర్నమెంటు అధికారుల వల్ల వచ్చే ఇబ్బందులను చమత్కారంగా సర్దు కుంటారు. ఉద్యోగంలో దురాశకు పోకండ పశువృద్ధికల్గుతుంది. ప్రయాణా లలో వస్తునష్టం రాకుండా జాగ్రత్త తీసుకోవడంమంచిది.

మీనం

(పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి)

ఏ విషయంలోను అనుమానం భయం అనేది లేకుండా చక్కగా పనులు జరి పిస్తారు.బంధుగృహాలలో శుభకార్యాలు జరుగును. అకస్మాత్తుగా ఒక స్నేహితుని కార్యార్థం ప్రయాణంచేస్తారు. టప కాయాలు చేసే నిష్టూర్యాలు తెచ్చు కుంటారు. కుటుంబ బాధ్యతలు పెరుగు తాయి. అంతరంగిక కలహాలుసర్దుబాటు చేస్తారు. ఆదాయం తృప్తిగా ఉంటుంది. స్థిరాస్తి సంబంధిన పనులు ఆలస్యమగును పిల్లల విద్యాభివృద్ధులను గురించి అప్పుల సహాయం పొందుతారు. పాడిపంటలు తృప్తిగా ఉండును కాంట్రాక్టు పనులకు అధికారుల ఆశీర్వచనలు వ స్తా యి, ప్రస్తుతంలో పెట్టుబడులు పెంచుట మంచిది దైవచింతన పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి. ఉద్యోగం ఉత్సాహంగా చేసుకుపోతారు.

మీ ప్రశ్నకు జవాబు

వి.వి.ఆర్ హైదరాబాదు) పై సంవ త్సరం ఉద్యోగంలో స్థిమితపేర్పడు తుంది. పి ల్ల వా ని ఉపనయనము 1964 లో జరుగును. ఓ ర్పు తో వ్యవహరించండి.

అ.గి.రా. (సీతాఫల్ మండి) మీ విద్యకు ఆటంకములు వచ్చుచుండును. కాని చివరికి మీ ఆశయము పూ ర్తి అవు తుంది.

మ.యా.రా. (హైదరాబాదు) మీకు గవర్నమెంటు నౌకరి దొరుకుతుంది. మీ చెల్లలు వివాహం ఆరు మాస లలో జరుగుతుంది.గృహ ప్రయత్నం అనుకూలిస్తుంది.

జె. శ్రీ. రా. రా (సుల్తాన్ బజారు) మీ స్వ కు ల ము లో వివాహముచేసు కుంటారు. పెద్దల నిర్ణయం ప్రకారం జరుగుతుంది.

సూ.న.మూ (నాగర్ కర్నూలు) మీరు వివాహం వల్ల లాభం పొందుతారు. వ్యాపారం లభిస్తుంది అన్య దేశంలో స్థిరపడతారు.

శే. దా. (సుల్తాన్‌పురం) మీకు పెద్ద చదువవస్తుంది. పోస్టు గ్రాడ్యుయే షన్ పూ ర్తి అవుతుంది.

ము.ఆ.నా.మూ (హై ద రా బా ద్) కాలేజిలో సీటు దొరుకుతుంది. ఆర్థి కంగా యీసంవత్సరం బాగుంటుంది.

సి.జ.రా. (హనుమకొండ) ఇంజనీరింగు లేక టెక్నాలజి చదువు పూ ర్తి అవు తుంది.

కొ.సూ.నా.మూ. (దొమల్ గూడ) పై సంవత్సరం తప్పక ప్యాసవుతుంది.

ము.బ.శర్మ (సత్తెనపల్లి) జులై లోపల ఉద్యోగప్రాప్తి ఉన్నది.

వ.తి.రె. (కొత్తవల్లి) పై సంవత్సరం భాయం సౌకరి దొరుకుతుంది.

బం. రా. రావు. (సద్దపురు) మీ 36 వయసులో సంతానప్రాప్తి, ముగ్గురు సంతానము.

తో. మా. రావు (బస్‌సిలాల్ పేట) మార్కెట్‌లో ప రీ క్ష ప్యానవుతుంది. ఉద్యోగంలో మార్పుఉండదు.

కె.వ.రా (హినుయత్‌నగర్) మీ 23 వయసులో ప్రథమసంతాన ప్రా ప్తి. పి.ఆర్.పై (డవిశపుర) వచ్చే సెప్టెం బరులో వర్మమెంటు ఉద్యోగప్రా ప్తి.

స.సు.భా.రావు (నవజ్‌నగర్ కాలనీ) ఫ్యాన్సీసామానులు, గుడ్డలు, కలప వ్యాపారం లాభిస్తుంది. 1964 లో ప్రారంభంచేస్తారు.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము ఈ క్రింది వివరములతో ఈ కూ పను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టిన స్థలము పేరు ....
సమయము ....
పుట్టిన తేది ....
విలాసము ....

సోవియెట్‌లో శిశుపోషణ

అప్పుడే నవ శిశూదయమైంది. కెవ్వు మని బిడ్డ ఏడుపు వినిపించింది. బిడ్డ వంక చూచుకొన్న ఆ మాత పెదవుల మీద చిరునవ్వు తొణికిసలాడుతుంది. ఆ తల్లి కళ్ళలో నీళ్ళు తిరుగుతాయి.

ఆమాత వయస్సు నలభై ఒక్క సం వత్సరాలు. ఆతల్లి అవిడభర్త యిటు వంటి సంఘటన కోసం ఇరవై ఏళ్ళబట్టి నిరీక్షిస్తూవచ్చారు. కాని ఈ శిశు జనన ఆనందం వాళ్ళకు అందకుండా చేసింది ఆ మాతకు పంపా ప్తమైన జబ్బు. నిజ రిదున్ ఆపరేషన్ జరిగాక జన్మించిన ఆశిశువు ఒకగంటాకన్నా ఎక్కువ సేపు బతకలేదు.

గడచిన ఏటి మాట అది.

1963 ఫిబ్రవరి 1వ ఈ మహిళ, కాన్పుకు మాస్కో, 20వ నెం బరు ప్రసూతిశాలకు వచ్చారు. తల్లికీ, బిడ్డకు అక్సిజన్ ఎక్కియ వలసివచ్చింది నెత్తు రునుకూడా ఎక్కించారు. ఈమారు సిజే రియన్ ఆపరేషన్ చెయ్యవలసి వచ్చింది.

ఆప్రసూతిశాల డాక్టర్ క్లావియా న్సుసీనా ఈమాటు అమాతకు పుట్టిన మగపిల్లవాణ్ణి చూచి ఎంతో సంబర పడ్డారు. ఆపిల్లవాడు దృఢంగానాలుగు కిలోగ్రాముల బరువున్నాడు. ముప్పై ఐదు సంవత్సరాలబట్టీ క్లావియా వైద్య వృత్తిలోనే ఉన్నారు. ఒక పేదరైతు కుటుంబంలో జన్మించిన ఆ డాక్టర్ అయింట పుట్టిన పదమూడవ బిడ్డ. బహుకాలం ఆవిడ తుక్కుమేనియా డాక్టరు నిర్ణయించే చెబుతుంటారు.

ఆ పిల్లలకు తమ పుటుకవల్ల తమ కుటుంబీకులు ఎంత సంతోష పడు తున్నారో తెలియదు. బిడ్డకడుపున బడ్డప్పటినుంచీ గర్భవతులకు సోవియట్ దేశంలో డాక్టర్లు ఎప్పటికప్పుడు వైద్య స లహాలనిస్తూ తోడ్పడుతుంటారు. స్త్రవ్య, జనన శాస్త్రవేత్తలు, చర్మ వ్యాధులకు సంబంధించిన ప్రవీణులు, ఎలక్ట్రో కార్డియో గాఫర్లు, తల్లి విష యం, పుట్టబోయేబిడ్డ విషయం శ్రద్ధగా పరిశీలించి ఎప్పటికప్పుడు అ తల్లి తీసుకొనవలసిన జాగ్రత్తలగురించి చెబుతుంటారు. రిక్వెట్ మొదలైన జబ్బులు రాకుండా శీతకాలంలో గర్భ వతులకు కార్టజ్ చికిత్సలుంటారు. గర్భవతి బిడ్డను సుఖంగా కనకలగ టానికి అన్నివిధాలా శ్రద్ధవహించటం జరుగుతుంది. గర్భవతుల కాన్పుకు ముందు 112 రోజులు జీతంతో సెలవు దొరుకుతుంది.

బాలవైద్యులు ఇండ్లకు వచ్చి గర్భ వతులకు వైద్యసలహాలను యిస్తు టారు. తల్లికి బిడ్డకు నీళ్ళుపొయ్యటం పక్కవెయ్యటం దగ్గరనుంచీ నర్సులు నేర్పుతారు. నెల బిడ్డల దగ్గరనుంచి ఏడాదిబిడ్డలవరకూపోలీ క్లినిక్కులు పరీ క్షలు చేస్తూ వాళ్ళ ఆరోగ్యవిషయంలో శ్రద్ధవహిస్తుంటాయి. తల్లి బిడ్డలకు ఎప్పుడు, ఎట్లా పాలు కుడుపాలో అన్నీ చెప్పబడతాయి. తల్లిపాలు లేని బిడ్డలకు చౌకగా ఆరోగ్యకరమైన పాలను విక్రీ యించే శిశు క్షీరశాలలు దేశమంతటా ఉన్నాయి. బిడ్డ పుట్టబొయ్యే ముందు నుంచి పెరిగి పెద్దవాడయ్యేటంతవరకూ బిడ్డకు వైద్య సేవ లభిస్తున్నది. బిడ్డలే దేశానికి సంపద — అన్న దృష్టితో తగు జాగ్రత్తలు తీస్తున్నదే దేశం, సోవియట్ దేశం.

సోవియట్ దేశ విజ్ఞాన శాస్త్ర పరి షత్తుకు చెందిన పాశ్చాత్యపుస్తక ప్రచురణాలయం ఆసియా, ఆఫ్రికా దేశా లకు సంబంధించిన గ్రంథాలను విరివిగా ప్రచురిస్తున్నది. సోవియట్, వి దే శ పాఠకులకు ఆసియా, ఆఫ్రికాదేశాల ఆర్థిక, రాజ్యాంగ విధానాలు;చరిత్ర సం స్కృతులపై పరిశోధనలు జరిపి వాటిని వివరించి చెప్పటానికే ఈ గ్రంథాలు ఆఫ్రికా విద్యాసంస్థకు చెందిన పరిశోధ కుల బృందం "1956—61లో ఆఫ్రికా" అన్న ఒక వ్యాససంపుటిని సిద్ధపరిచింది. యమ్. జోరు. యల్. ప్రిబ్యతోవిస్కి "వైగీరియా స్వాతంత్ర్య సమరం," యన్. కాల్పిన్ "బ్రిటిష్ వలసాధికార విజృంభణ, పతనం," యల్. రాండే "ఆల్జీరియా జాతీయ స్వాతంత్ర్య పోరా టం" అన్న ప్రముఖ రచనలను చేశారు.

ఆర్థికవ్యవస్థ

ఆర్థిక స్వాతంత్ర్యంకోసం పోరాడు తున్న యువ ఆఫ్రికన్ దేశాల కృషిని వివరించే కొత్త పుస్తకాలు అనేకం వచ్చాయి. వీటిలో "1945—60 లో ఇండొనేషియా రిపబ్లిక్" అన్న వ్యాస సంకలనం గమనార్హమైనది. ఆ రిపబ్లిక్ ప్రభుత్వం ఆర్థిక స్వాతంత్ర్యంకోసం కొనసాగిస్తున్న బృహత్తర కృషిని ఈ వ్యాసాలు విశదీకరిస్తున్నాయి. "ఇండొ నేషియా ఆర్థిక స్వాతంత్ర్య పోరాటం అన్నవి. ఆర్కిపోవ్ గ్రంథంలో ఆదేశ సర్వతోముఖ ఆర్థికాభివృద్ధికి ఉద్దేశిత మైన అష్టవర్ష ప్రణాళికను సమగ్రంగా చర్చించటం జరిగింది.

"ఆర్థిక స్వాతంత్ర్యంకోసం పోరాడు తున్న బర్మా" అ జో వ్‌స్కీ గ్రంథంలో నేవిన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్థిక సంస్కరణలు వివరించ బడ్డాయి.

భారతదేశ ఆర్థికవ్యవస్థ సాధించిన గురుతరాభివృద్ధికి సంబంధించిన బృహ ద్గ్రంథాన్ని ఎ. లెవ్‌కోవ్‌స్కీ రచిం చారు. పెట్టుబడిదారీ పద్ధతులలోనూ ఆఫ్రికా, ఆసియా దేశాలు ఆర్థికంగా కొనసాగిస్తున్న కృషిని ఈ గ్రంథకర్త వి స్తరించారు. దీనిని ఉత్తమ పరిశోధ నాత్మక గ్రంథమనవచ్చు.

ఆఫ్రికా, ఆసియా దేశాల చరిత్రను వివరిస్తూ, ముఖ్యంగా ఆదేశాల జాతీయ పోరాటాలను ప్రస్తావిస్తూ వచ్చిన గ్రం థాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల వచ్చిన గ్రంథాలలో ముఖ్యమైనదొకటి "బర్మా చారిత్రక వ్యాసాలు,"నేపాల్ థాయ్‌లెండ్, సి లో న్, మొదలైన దేశాలమీద కూడా మంచి పుస్తకాలు వచ్చాయి.

"ఆధునిక భారతచరిత్ర"

"ఆధునిక భారతదేశ చరిత్ర,"అన్న ఈ కొత్త రచనలు రెండూ సోవియట్ విదేశపాఠకుల ఆదరాభిమానాలను విశే షంగా చూరగొన్నాయి. "ఆధునిక భారతదేశ చరిత్ర" అన్న గ్రంథం ఆం గ్లంలోకి అనువతమైంది కూడా. భారత ప్రభుత్వపు అభ్యర్థనను పురస్కరించు కొని 15,000 ప్రతులలో యిది ప్రత్యే కంగా ముద్రితమైంది.

"ఆఫ్రికా ఆధునిక చరిత్రకు వ్యాసాలు" అన్న గ్రంథం ప్రస్తుతం ముద్రణలోవుంది. ఆఫ్రికాదేశాల సాం ఘిక, చారిత్రక, ఆర్థిక,జాతీయ వ్యవస్థల ఆకృతి ప్రస్ఫుటం చేస్తున్నది. ఆఫ్రికా, ఆసియాదేశాల సంస్కృతి కళలను గురించి చెప్పే గ్రంథాలు కూడా కొత్తవి ప్రచురణకు సిద్ధవరచ బడు తున్నాయి.

మహాకావ్యాలు ఏ కవిషయ రచనలు

ప్రాచ్యపుస్తక ప్రచురణాలయం అర బిక్, సంస్కృతం, జపనీస్, తంగుతా భాషలలోని మహాకావ్యాలను పైతం ప్రచురిస్తున్నది. వదవశతాబ్దపు మహాకవి ఫిరదౌసీ "షానామా" కొమ్మిది సంపు టాలుగా ప్రకటితమవుతున్నది. ఉమర్ ఖయ్యామ్ "రుబాయత్" పర్షియన్ భాషలో సుందరంగా వెలువడ్డది. సాదీ "గు ల స్తా న్," "బూస్—నామా"లు అరేబియన్ భాషలో వచ్చాయి అట్లాగే టర్కిష్, సంస్కృతం, మంచూరియన్, కొరియా భాషాసంస్కృతులకు చెందిన మహాకావ్యాలు పు నర్ము ద్రి తా ల వు తున్నాయి.

ఆఫ్రికా— ఆసియా ప్రజలభాషలలో ఇప్పటికి 40వు స్తకాలకు పై గావచ్చాయి. అంతేకాదు భారతీయ భాషలు సంస్కృ తం, మళయాళం, తెలుగు , తమిళం, హిందీ, ఉర్దూలలో అనేక రచనలు ప్రసిద్ధమైనవి వెలువడ్డాయి. తెలుగు ప్రముఖ రచయిత గురజాడ అప్పారావు గారి "కన్యాశులక్కం" ఇటీవలి ప్రచు రణలలో విశేషించి యన్ నెవిస్కీ రచించిన గ్రంథం, లెనిన్ బహుమా నాన్ని కూడా అందుకొన్నది.

రాజకీయ కృతులు

"ప్రాచ్య దేశయాత్రలు" అనికొలది సంవత్సరాలబట్టి కొన్ని గ్రంథాలు యాత్రికులు రచించినవి వస్తూనే ఉన్నాయి. భారతదేశం, ఈజిప్టు ఇండో నేషియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, ఆసి యానియా వర్యటనగురించి ప్రము ఖుల రచనలు విరివిగా ఉన్నాయి. ఈ గ్రంథాలు ప్రధానంగా విభిన్న ప్రజల మధ్య అవగాహనను,స్నేహసంబంధాలను పెంపొందిస్తున్నాయి.

యమ్. నొవకోవా

అసికని బ్రతుకులు

(8వ పేజీ తరువాయి)

పడినట్లు బాధ పడింది రంగమ్మ. ఆమె పిచ్చిగా డాక్టర్ కళ్ళలోకి చూచింది. అప్పుడేమి మాట్లాడాలో తెలియడము లేదు. అనిమిషంచాలా నిశబ్దంగా ఉంది గడియారం చప్పుడు ఆ నిశబ్దాన్ని భంగపరుస్తోంది. రంగమ్మలోని బలహీ నతను కనిపెట్టి ధైర్యము చెప్పడాని కోసం "అసలు ప్రాణం పోవలసినది కాని అదృష్టంకొద్ది గండం తప్పింది." అన్నాడు రంగమ్మకు కళ్ళు తిరిగినట్ల యింది. ఏదో తెలియని బాధ ఆమెను ఆవరించింది. ఆమెకళ్ళు అప్రయత్నం గా మూత పడ్డాయి. పెదవులు ఎండి పోయాయి. గుండె ఆడటము లేదని ఆమె అనుకుంది. ఆమెలో ఏదో విశా చం ప్రవేశించి నట్లయింది. ఆమె కుప్ప లాగా కూలిపోయింది. "వర్సు" అని కేక వేశాడు. పెద్దకొడుకు పాంట్ నలుగుతుందని కాబోలు. అఖరివాడు ఎప్పుడు జారుకున్నాడో తెలియదు.

ఆపరేషన్ థియేటర్ దగ్గర కుర్చీలో కూర్చుంది రంగమ్మ. ఆమెను ఓదార్చే వారులేరు. పెద్దకొడుకుకి సెలవులేక అప్పుడే వెళ్ళిపోయాడు. మూడవకొడ లువచ్చింది కాని—తనతో మాట్లాడదు. "ఎవరికర్మ" వాళ్ళ దంటుంది. మూడవ కొడుకు నడవలో నిల్చుని ఎదో ఆలో చిస్తో నిల్చున్నాడు. రంగమ్మకు ఈ ప్రపంచం మనుష్యులంటే ఎందుకో కోపం కలుగుతోంది. రెండవ కొడుకు కాశ్మీర్ చూడడానికి సతీ సమేతంగా వెళ్ళాడు. టెలిగ్రామ్ ఇచ్చారు జవా బురాలేదు. నరే మొదటివాడు ఊరిలో ఉండేవాడు. వాడికి సెలవు లేదట. మొదటి కోడలు అంతస్తుకు తాను సరి పోదు. మూడవవాడు విజయవాడ నుండి వచ్చాడు. మూడవ కోడలు గయ్యాళి. రంగమ్మను ఓదార్చేవారూ ఆమె బాధను పంచుకోనేవారు ఎవ్వరు లేరు. రంగమ్మ సుధ గురించి ఆలోచిం చింది. సుధకు తానంటే ఎంతప్రేమ. కాని అతను పంపుతాడా? పంపడు ఇంకా రేడియో కొనుక్కో దానికి డబ్బులుపంపలేదట. వివిధ ఆలోచనలతో విచారంగా కూర్చుంది.

గోడమీది గడియారం రెండుగంటలు కొట్టింది. "అమ్మకాఫీ తాగిస్తా" అం టూ జవాబు కోసం నిరీక్షించ కుండా వెళ్ళిపోయాడు మూడవవాడు. నవ్వు కుంది మనస్సులో రంగమ్మ. ఆరిపోయే పెదవులను నాలికతో తడిచేసుకుంది.

తలుపులు తెరచుకున్నాయి. ఆపరే షన్ సక్సెస్ అన్నాడు. డాక్టర్. రంగమ్మ కళ్ళు విచిత్రంగా మెరిశాయి. ఇప్పుడామె కొద్ది సంతోషాన్ని పంచు కోవడానికి ఎవ్వరు భాగస్తులు లేరు. "ఇంకేమి ఫరవాలేదు. త్వరలో వేకోలు కుంటారు." అన్నాడు డాక్టర్.

* * *

తరువాత కొన్ని నెలలకు విశ్వనా థం చెక్క కాలుతో కట్టు సహాయంతో నడుస్తో. ఎంతో ఓర్పుగా పోస్టు ఆఫీ సుకు చేరుకొని మనియార్డరుచేసి, మని యార్డర్ కూపనులో ఈ విధంగా వ్రాశాడు. "అబ్బాయి.... నీకు పంప వలసిన డబ్బు పంపుతున్నాను., కొం చము ఆలస్యమైనందులకు క్షమించాలి. నీలుగా ఉంటే అమ్మాయిని పంపించు నీవు పంపే రోజు వ్రాస్తే స్టేషన్‌కు వస్తాను. లేదా నీకు వీలుంటే నీవురా వలెను; వాళ్ళమ్మ దానికోసం పలవరి స్తోంది. ఈ మధ్య ఒంట్లో ఆరోగ్యంగా లేదు.

విశ్వనాథం రోడ్డు మీదకు వచ్చాడు. పార్కులోని గడియారం మూడు గం ట లు కొట్టింది విశ్వనాథానికి తొందర హెచ్చింది. పార్టుటైమ్ ఉద్యో గానికు టైమ్‌అయింది నాలుగు గంటల కల్లా ఆఫీస్‌లోఉండాలి. ఏడు గంటల వరకు అక్కడ పని ఉంటుంది. విశ్వ నాథానికి గత జీవితానికి ఇప్పుడు భేదం కనబడడము లేదు. అప్పుడున్న బాధలు వ్యధలు ఇప్పుడున్నాయి